# భౌతికమైన సౌకర్యాలను అమర్చడం

క్రొత్తగా చర్చ్ బిల్డింగ్ నిర్మించడం మహాగొప్ప దీవెనకు హేతువై యుండవచ్చు, లేదా స్థానిక సంఘాన్ని విభజించే సమస్యగా కూడా రూపొందవచ్చు. దానికి ఖర్చు పెట్టడం ఆర్థిక సవాలుగా రుజువు పరచబడవచ్చు. అంత ఎక్కువ సమయం, డబ్బు, అక్కర అనేవి ఆ బిల్డింగ్ మీద వెచ్చించినప్పుడు, నశించినదానిని వెదకే, రక్షణలోనికి నడిపించే కార్యక్రమాలకు స్థానిక సంఘం దగ్గర యింకేమీ మిగిలి యుండకపోవచ్చు. పైగా, చర్చ్ బిల్డింగ్ ఎలా వినియోగింపబడాలనే దానిమీద తరచుగా వివాదాలు రేగవచ్చు. చర్చ్‌బిల్డింగ్‌ను గూర్చి చెలరేగే అనేకమైన ప్రశ్నలను పరిష్కరించడానికి సంఘ నాయకులు సిద్ధపడేలా ఈ వాస్తవాలు సూచింపబడ్డాయి.

## "సంఘానికి సొంత బిల్డింగ్ ఉండాలా?"

బహుశా అడగబడని, అయితే అడగవలసిన ఒక ప్రశ్న ఏమంటే, సంఘానికి సొంత బిల్డింగ్ అవసరమా? ఈ ప్రతిపాదనకు అనుకూలంగా గాని ప్రతికూలంగాగాని సంగతులు చెప్పవచ్చు.

### సొంతబిల్డింగ్ ఉండడంలో నష్టాలు

ఒకవైపు, బిల్డింగ్ మీద స్థానిక సంఘము దాని సమయాన్ని డబ్బును వినియోగించక పోవడానికి కొన్ని మంచి కారణాలున్నాయి. వాటిలో నాల్గు కారణాలను ఆలోచన చేద్దాం.

(1) చర్చ్ *బిల్డింగ్స్ అవసరం లేదు.* ప్రతి స్థానిక సంఘం తన కొరకు ఒక బిల్డింగ్ కట్టుకొని దాన్ని మెయిన్‌టెయిన్ చేయాలని బైబిలు కోరడమేలేదు. క్రొత్త నిబంధన కాలంలో పలురకాలైన స్థలాల్లో సంఘం కూడుతునే ఉండేది, అంటే సభ్యుల యిండ్లలోను, అద్దె వసతులలో సహితం అలా జరిగేది. చర్చ్ బిల్డింగ్ ఉనికి యొక్క తొలి రుజువు నాల్గవ శతాబ్దానికి కొనిపోతుంది.[1]

(2) *బిల్డింగ్స్ చాలా సమయాన్ని డబ్బును తినివేస్తాయి.* తరచుగా చర్చ్ బిల్డింగ్స్ బహు విస్తారమైన డబ్బును, సమయాన్ని, స్థానిక సంఘం యొక్క శ్రద్ధను తినివేస్తాయి. తరచుగా బిజినెస్ మీటింగ్స్, పెద్దల మీటింగ్స్ చర్చ్ బిల్డింగ్ విషయం చర్చించడానికి, మరియు (బడ్జెట్టులో శాతం) డబ్బును, సమయాన్ని ఆ వసతులను మెయిన్‌టెయిన్ చేయడానికి ఖర్చు చేయాలో దాని గూర్చి చర్చించడానికి ఎక్కువ సమయం గడిపివేయవలసి వస్తుంది. ఆత్మలను రక్షించడానికే స్థానిక సంఘం అంత శ్రద్ధను, సమయాన్ని, డబ్బును వెచ్చించియున్నట్టయితే – అది స్వదేశంలోను, వెలుపటను – ఎక్కువ ఆత్మలను రక్షించడానికి వీలు కలుగవచ్చు. పైగా, చర్చ్ బిల్డింగ్ యొక్క ఖరీదు యింకా పెరుగుతునే పోతూ ఉంటుంది. సంఘం పెరిగినట్లయితే, ఒక బిల్డింగ్ కట్టుకొంటుంది, ఆ తరువాత పెద్ద బిల్డింగ్ కట్టుకొంటుంది, మరల అంతకంటే పెద్దది కట్టుకొంటు ఉంటుంది. ఈ సమయంలో, తన బడ్జెట్టులో ఎక్కువ భాగం దాని బిల్డింగ్ మీద పెట్టుతోంది, అది అలాగే కొనసాగింపవలసి వస్తుంది. కొన్ని సార్లు తనకు కావలసిన డబ్బు లేనట్టు కన్పిస్తుంది, ఉదాహరణకు, మిషన్ వర్క్ చేయడానికి.

(3) *సొంతగాని తనం సమర్థత కలిగిందిగా ఉండదు.* కనీసం ఒక విషయంలో, చర్చ్‌బిల్డింగ్స్ సమయంలోగాని డబ్బులోగాని ఫలకరమైనవిగా ఉండవు. చర్చ్‌బిల్డింగ్స్‌లో ఎక్కువ భాగము – ఆడిటోరియం, మరియు క్లాసురూములు – తరచుగా వారంలో కొన్ని గంటలసేపు మాత్రమే వినియోగింపబడతాయి. అంత అల్పమైన సమయపు ఉపయోగానికి అంత పెద్ద బిల్డింగ్‌ను వ్యాపారులు కడతారా?

(4) *ఎదుగుదలకు చర్చ్ బిల్డింగ్స్ అత్యవసరమైనవి కావు.* చర్చ్ బిల్డింగ్స్ లేకుండగనే కొన్ని స్థానిక సంఘాలు అభివృద్ధిని అనుభవించాయి.

## బిల్డింగ్ సొంతగా కలిగియుండడంలో లాభాలు

మరోవైపు, సంఘము తన సొంత బిల్డింగ్ కలిగియుండడంలో ఉండే మేలులను గూర్చి చెప్పవచ్చు.

(1) చర్చ్‌బిల్డింగ్స్ అనేవి వాడుకలో ఉన్నాయి. మన తరంలో, కొన్ని సమాజాల్లోనైతే, కొన్ని స్థానిక సంఘాలు లేక యితర మత సంబంధమైన గుంపులు మాత్రమే సొంత బిల్డింగ్స్ లేకుండా ఉన్నాయి. అవి అభివృద్ధి చెందినా లేకపోయినా, అది యొక రూల్ అన్నట్టు, సంఘాలకు బిల్డింగ్స్ ఉన్నాయి.

(2) బిల్డింగ్స్‌ను సమర్థవంతంగా వినియోగింపవచ్చు. కొంతవరకు, ఫలకరమైన ఉపయోగముండదు అని తెలిపే ఆక్షేపనను, సమర్థవంతంగా ఉపయోగించుకొనే బిల్డింగు కట్టుకోవచ్చుననియు, సంఘం యొక్క లక్ష్యసాధనలో, వారంలో కేవలం కొన్ని గంటలు మాత్రమేగాక, వాటిని అధికంగా ఉపయోగించుకోవచ్చును అంటూ కొట్టివేయవచ్చు.

(3) తలాంతులను సద్వినియోగం చేసికొనడానికి సొంతదైన బిల్డింగ్ అవకాశాలను కలిగిస్తుంది. సభ్యులచే సమర్పించబడి బిల్డింగ్స్ మెయిన్‌టెనెన్స్ ఖర్చు చేయబడిన సమయం (ఉదాహరణకు, ప్రత్యేకంగా నిర్ణయింపబడిన పని దినాల్లో) నేరుగా సువార్త వ్యాపక సంబంధమైన పనులలో నేరుగా ఉపయోగింపవల్లపడదు. టేలెంట్ ఉన్న కార్పెంటర్లు, ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు – సువార్త పని చేయలేరుగాని – వారు బిల్డింగ్ పని చేయగలరని అనేకమంది క్రైస్తవులు

నమ్ముతారు.

దాన్ని గూర్చి అడుగకముందే చర్చ్ బిల్డింగ్ అవసరమో లేదో సమాధానం వస్తుంది. తమ సొంత బిల్డింగ్ గాని అద్దె బిల్డింగ్‌గాని లేని పరిస్థితిని సభ్యులు యోచింపలేరు.

## "సంఘం కట్టవలసిందేనా? ఎక్కడ? దాని ఖర్చు ఎలా భరించాలి?"

చర్చ్ బిల్డింగ్ ప్రారంభమైనప్పుడు లేచే యితర ప్రశ్నలు మితిలేనివిగా ఉన్నట్టు గోచరిస్తాయి. ఈ సందర్భంలో, క్రొత్త బిల్డింగ్ కట్టడం అవసరమా లేదా అనే విషయాన్ని సంఘ నాయకులు నిర్ణయించాలి – అది ఎక్కడ కట్టాలి, దాని ఖర్చు ఎలా భరించాలనేది కూడా వారే తీర్మానించాలి.

### "మనం కట్టదామా?"

*ఇటీవల చరిత్ర మనకేమి చెప్పుతోంది?* తమ పాత కట్టడాలు 80 శాతం నింపబడు తున్నట్టయితే, ఎదుగుతున్న సంఘాలు క్రొత్త కట్టడాలను కట్టుకొనవలసిందిగా 1960ల్లో సహోదరత్వంలో నిపుణులైన వారు సలహా యిస్తూ ఉండేవారు, "ఖర్చులు భరించడానికి అప్పు చేయవలసి వచ్చినా చింతింపకు. నీకు బిల్డింగ్ ఉందని వచ్చే జనులే దాని ఖర్చులు భరిస్తారు!"

అనేక సందర్భాల్లో ఆ సలహా పాటించబడింది, అయితే, ఎదురు చూచిన ఫలితాలు రాలేదు. తరచుగా ఏమి జరిగిందంటే: 200 మంది కూర్చుండే చర్చ్ ఆడిటోరియంలో సగటున 170 మంది హాజరౌతుంటే, 500 మంది కూర్చుండే ఆడిటోరియం కట్టుతూ ఉండేవారు. క్రొత్త బిల్డింగ్ క్రొత్తవారిని ఆకర్షిస్తుందనే గుప్తమైన వాగ్దానం నెరవేర్చబడలేదు. తత్ఫలితంగా, పది సంవత్సరాల తరువాత 200 మంది ఉన్న స్థానిక సంఘం 500 మంది పట్టే ఆడిటోరియంకు అయ్యే ఖర్చులు భరించడానికి తంటాలు పడుతూ, తాము విజయం సాధించలేక పోయామని నిరాశ చెందారు.

1960ల్లో సంఘం అభివృద్ధి చెందినట్టు గోచరించినందున, "చర్చ్ బిల్డింగ్ మానియా" (church building mania) అని పిలువబడి ఉన్నందున, U.S. అంతటిలోని అనేక పట్టణాలలో 150 నుండి 300 మంది పట్టే ఆడిటోరియములు 600 నుండి 900 మంది వరకు కూడేవిగా నేడున్నాయి.[2] ఈ వాస్తవం యొక్క ఫలితాలు రెండు విధానాలు: (1) సంఘాలు అప్పుల భారంతో కుంటుపడ్డాయి. అనేక స్థానిక సంఘాలు ఎదర్కొంటున్న అప్పుల సమస్యను గూర్చి వ్యాసాల పరంపరను *The Christian Chronicle,*[3] ప్రచురించింది – కూడుకొనే చోటును నిర్మించినదాని సందర్భంగా తీసికొన్న జ్ఞానంలేని నిర్ణయాలవలన ఏర్పడిన అప్పు. (2) స్థానిక సంఘాలు నిరాశను ఎదుర్కొంటాయి. ఆదివారం ఉదయాల్లో బిల్డింగ్‌లో నాల్గవ వంతు మాత్రమే నిండియుండడాన్ని ప్రతిసారి చూస్తూ మానసికమైన వ్యయాన్ని చెల్లింపవలసి వచ్చేది. మరియు బిల్డింగ్‌కు సంబంధించిన బాకీలను కట్టడంలో సువార్త కార్యక్రమాలను కట్ చేయవలసి వచ్చేది, అయితే సంఘంలో జరిగే యింకా అనేకమైన అనర్థకాలకు యిది తోడ్పడుతూ ఉంటుంది.

సముచితంగా చెప్పాలంటే, దూరదృష్టికంటే వెనుకకు చూడడం అన్నివేళలా శ్రేష్ఠమై యుంటుంది. 1970లకు ముందు "శిశు – ఆశీర్వాదము" సంఘ అభివృద్ధికి బాధ్యత వహించినట్టు చూడడం అసాధ్యము కావచ్చు. ఆ ఆశీర్వాదము దిగజారడం, మరియు జనన మరణాలకు, వివాహం వగైరాలకు సంబంధించిన లెక్కలు వాస్తవంగా సంఘ అభివృద్ధికి అంతరాయం కలిగించాయి. అనేక ప్రాంతాలలో మితిమించి పాఠశాలలు నిర్మించారు, మరియు తరువాత సంవత్సరాలలో స్కూలు బిల్డింగ్స్ అమ్మడం ఓదార్పు కల్గిస్తుంది. స్కూలు బోర్డువారు భవిష్యత్తును ఎదురుచూడలేక పోయినట్టయితే, పెద్దలు అలా చేయాలని మనం ఎందుకు ఎదురు చూచి యుండాలి? అనేకమైన పెద్ద వ్యాపారులులా – ముందుగా తెలిసికొనే నవీన పద్ధతులు అనేక సంఘాలకు లభ్యమైనా, అవి యింకా తప్పుడు తీర్మానాలనే చేస్తాయి.[4]

*మనం ఎలా తీర్మానించాలి? క్రొత్త బిల్డింగ్ కట్టే విషయాన్ని గూర్చి ఏమి చెప్పవచ్చు?* అన్నిటికంటే పైగా, సంఘం చేసే గొప్ప తీర్మానాలలో క్రొత్త బిల్డింగ్ కట్టాలనే తీర్మానం ఒకటైయున్నట్టు (సభ్యులు భావిస్తారని) సంఘ నాయకులు గ్రహించాలి. అందువలన, చాలా కాలం వరకు సభ్యులతో సంప్రదించుతూ, వారి అభిప్రాయాలను తెలిసికొంటూ, వాటిని ఆహ్వానించుతూ, సభ్యత్వాన్ని ఏకాభిప్రాయానికి తెస్తూ – కట్టాలా వద్దా? కట్టినట్టయితే ఏ స్థలంలో కట్టాలి అనే సంగతులను నిర్ణయం తీసికొనకముందే జరిగించాలి.

ఇంకా, కట్టాలా లేదా అనే విషయాన్ని సంఘం నిర్ణయించుకొనక ముందు పలురకాలైన ప్రశ్నలు అడుగవలసియుంటుంది.

*"మనకు క్రొత్త బిల్డింగ్ ఎందుకు కావాలి?"* గత కాలాల్లో, స్థానిక సంఘాల అతిశయం, లేక సువార్తికుని అహంభావం క్రొత్త చర్చ్ బిల్డింగ్ నిర్మించడంలో ఉండే ముఖ్యాభిప్రాయాన్ని నిరూపిస్తుంది. క్రొత్త బిల్డింగ్‌ను ఆలోచన చేసేటప్పుడు అడుగవలసిన పెద్ద ప్రశ్నయిది: సంఘం యొక్క లక్ష్యమైయున్న – ఆత్మలను రక్షణలోనికి నడిపించడం, వాటిని రక్షింపబడిన స్థితిలో నిలపడం – అనే దాన్ని క్రొత్త బిల్డింగ్ సాధిస్తుందా?

*"దీనికి మరొక మార్గం ఏదైనా ఉందా?"* బిల్డింగ్‌యొక్క అధికమైన ఖరీదును ఆలోచించుతూ, సాధ్యమైతే సంఘ నాయకులు వేరొక మార్గాన్ని కనుక్కోవాలి. వేరే పలు విధాలైన మార్గాలను ఆలోచించాలి: (1) ప్రస్తుతం ఉన్న బిల్డింగ్ యొక్క రూపాన్ని మార్చవచ్చా, లేదా ప్రస్తుతపు, భావి కాలపు అవసరతలకొరకు దాన్ని పెంచవచ్చా? (2) ఒకటికంటే ఎక్కువైన ఆరాధనా సమయాలను ఏర్పాటు చేసికోవచ్చా? ఎక్కువమంది సంఘ సభ్యులు ఈలాటి అవకాశాన్ని యిష్టపడరు, గనుక సంఘ నాయకులు ఈ వాస్తవాన్ని మనస్సులో ఉంచుకోవాలి, అయితే ఈలాటి ఒక అవకాశాన్ని గూర్చి సభ్యులకు నేర్పించాలి. (3) సొంతమైన బిల్డింగ్ లేకుండ సంఘం సర్దుకొనిపోవచ్చా? సంఘ సభ్యులలో ఎక్కువమంది, "లేదు" అని చెప్పవచ్చు, కొన్ని సందర్భాల్లో యిది జరుగవచ్చు.

"గతంలో జరిగిన వృద్ధికి అర్థం భవిష్యత్తులో సంఘం తప్పక అభివృద్ధి చెందుతుందని మనం ఊహించవచ్చా?" క్రొత్త జనులు మన ఆరాధనకు వచ్చేలా మన క్రొత్త బిల్డింగ్ చేస్తుందని మనం నిశ్చయంగా ఉండలేం! గతంలో జరిగిన అభివృద్ధి కొనసాగుతుందో లేదో నిర్ణయించడానికిగాను, భవిష్యత్తులో అటు సమాజానికిని యిటు సంఘానికిని జనులు ఏమి జరిగే వీలుందో తెలిసికొనే ప్రయత్నాలు చేయాలి: (1) గతంలో సంఘం అభివృద్ధి చెందడానికి

ఆధారమైన పరిస్థితులు యిప్పుడు యిక నిజం కావు – ఉదాహరణకు, కర్మాగారములో పని చేయడానికి జనులు ఈ సమాజంలోనికి కదలి వచ్చారు అయితే యిప్పుడు ఆ కర్మాగారం లేదు లేక ఆ కర్మాగారం ఉన్నా, క్రొత్తగా యింకా ప్రజలను ఆ సమాజంలోనికి తెచ్చేది లేదు? (2) ఆ సమాజము పాతదైపోతుందా? యౌవనస్థులు బయటికి వెళ్లిపోతున్నారా? (3) ఆ ప్రాంతం యొక్క స్వభావం ఎలాటిది? క్రొత్తగా యిండ్లు కట్టాలనే గురి కలిగియున్నదేనా? ఆ ఏరియాలో ఉన్న సంఘము పట్టణం లోపల ఒక భాగమైయున్నదా?

ఈ ప్రశ్నలన్నీ, యింకా క్రొత్తగా బిల్డింగ్ కట్టాలా, వద్దా లేక ఎంత డబ్బు ఖర్చు చేయాలి, ఎక్కడ కట్టాలి అనే యితర ప్రశ్నలను కూడా ఆలోచన చేయాలి. జేమ్సు నిక్స్ యిలా సలహా యిచ్చాడు, "ప్లాను యొక్క దిగువైపును గూర్చి అడుగు. అడగడానికి వాస్తవికమైన లేక యథార్థమైన ప్రశ్నలేవంటే, 'సువార్తికుడు వెళ్లిపోతే ఏమి జరుగుతుంది?'; ఈస్థానిక సంఘం ఎంత స్థిరమైనది? స్థానిక సంఘం యొక్క హాజరును, దాని చందాను గూర్చి జాగ్రత్తగా రికార్డులను పరిశీలించు."[5]

## "మనం కట్టేదెక్కడ?"

కట్టాలనే తీర్మానం జరిగితే, కట్టబోయే క్రొత్త బిల్డింగ్ ఎక్కడ కట్టాలి?

వాస్తవంగా, తక్కినవన్నీ సమానంగా ఉండగా, పెద్ద రోడ్డు లేక రోడ్లకు సమీపంలో బహిరంగమైన చోట, ఎక్కువగా విస్తరించే ఏరియాలో, రహదారులకు అనుకూలంగా కట్టాలి (రియల్ ఎస్టేట్ వ్యాల్యూ యొక్క మూడు సూత్రాలు నాకు జ్ఞాపకం వస్తున్నాయి: "లొకేషన్, లొకేషన్, లొకేషన్") సమస్య ఏమంటే, అన్ని సంగతులు అన్నివేళల సమానంగా ఉండవు. దాని సభ్యులలో అనేక మంది కదలి పోయారు గనుక తగ్గిపోతున్న పొరుగునకు సంఘం తన కూడిక స్థలాన్ని కదిలించాలా? అది అలాగు చేస్తే, ఆ పరిసర ప్రాంతంలో యింకా ఎవరు సేవచేయరా? – అంటే వారికి "జీవ జలాన్ని" ఎవరు అందించరా? మరోవైపు, నమ్మకమైన సభ్యులలో అనేకులు దానికి బహుదూరంగా ఉన్నా, అనేకులకు ఉద్వేగపు బంధాలు పాత బిల్డింగ్, దాని పరిసరాల్లో బిగింపుగా ఉన్నా, పాత బిల్డింగ్‌తో తమకున్న సన్నిహిత్వాన్నిబట్టి వారిలో కొందరు అక్కడ నివసించాలని కోరుకున్నా, కోరదగిన స్థలానికి కదలిపోవాలా?

కేవలం శ్రేష్ఠమైన స్థలంలోనే కట్టాలనే తీరులో ఆలోచించేదానికన్నా అనేకమైన యితర ప్రశ్నలను ఆలోచింపవలసియుంటుంది. ఎక్కడ కట్టాలనే దానికి సభ్యుల యొక్క సలహాలను సంఘ నాయకులు ఆలోచింపవలసిన వారైయుంటారు.

## బిల్డింగ్ ఖర్చులు మనం చెల్లించే దెలా?

తాను కట్టేటప్పుడు సంఘం చేతిలో డబ్బు లేకపోవచ్చు.[6] అలాటి సందర్భంలో క్రొత్త బిల్డింగ్ కొరకు డబ్బును సమకూర్చడంలో (సాధారణంగా) వారు నిపుణులై యుండరు అనే వాస్తవాన్ని వారు గుర్తుంచుకోవాలి. పక్షపాతంలేని, అభిలాషలేనివారి సలహాలను వారు తీసికోవాలి. (అంటే, డబ్బుయిచ్చే అభిలాషగల వారికంటే, అలాటి అభిలాష చూపనివారి సలహాలను నాయకులు తీసికోవాలి), *Christian Chronicle*ల్లో జేమ్స్ నిక్స్[7] "డబ్బుమేనేజ్ మెంటుకు నిపుణుడు యిచ్చే సలహాలు" అనే తలరాత క్రింద యిలా సలహా యిచ్చాడు,

a. “స్థానిక సంఘానికి వెలుపలనుండి తగినంత చట్టపరమైన ఆర్థికపరమైన సలహాలను పుచ్చుకో. సంఘ సభ్యులు చట్ట సంబంధమైన, ఆర్థిక పరమైన డాక్యుమెంటులన్నింటిని పరిశీలన చేయాలి.... నీకు అప్పిచ్చి ఎక్కువ లాభాన్ని సంపాందించుకునాలనే వారియొక్క సలహాల విషయం జాగ్రత్తగా ఉండాలి.”

b. “పాత ఆస్తియొక్క మార్కెట్ వ్యాత్యాస విషయంలో వాస్తవికంగా ఉండు. అనుకునేది చాల ఎక్కువగా ఉంటుంది. అయితే బిల్డింగ్ ఎంతకు అమ్ముడు పోతుంది అనేది నిజమైన ప్రశ్న ... పాత ఆస్తి అమ్మకుండ క్రొత్త దానికొరకు అప్పుతీసికొని రావడం అనేది రిస్కి బిజినెస్....”

c. “ఎక్కువ రుణం చెల్లించవలసిన దానిలో బంధింపబడకుండ చూచుకోవాలి. ఎక్కువ సొమ్ము చెల్లించే ప్లానులో నీ సామర్థ్యంకంటే ఎక్కువ సొమ్ము అప్పులు పుచ్చుకునే అవకాశముంటుంది. ప్రణాళిక మీద నిలిచియుండు. ఫైనాన్సు కమిటీలు చేసే పరిశోధనల నుండి సంఘ నాయకులు దూరంగా తొలిగి యుండకూడదు. ప్రత్యేకమైన ఆయా పరిస్థితులలో అందించబడిన, సమాచారమంతటిని పరిశీలించి, దాన్ని విలువకట్టే పద్ధతులను నిలువ బెట్టు. ప్రణాళిక జ్ఞానయుక్తమైనది కాదని పరిశీలించే విధానంలో బయలుపడితే ఆ ప్రణాళికను మానుకొనడానికి యిష్టపడు.”

d. “పాత అప్పు తీర్చడంలోగాని, క్రొత్త బిల్డింగ్‌కు డబ్బును సమకూర్చే విధానంలోగాని అనేక పద్ధతులను ఆలోచించు.”

## “ఎలాటి బిల్డింగ్ కట్టబడాలి?”

ఎలాటి కట్టడం కట్టాలో అనే విషయాన్ని కూడా సంఘ నాయకులు అడుగవలసి యుంటుంది? గతంలో ఈ ప్రశ్నకు ఎక్కువ శ్రద్ధ చూపలేదు. చాల చర్చ్‌బిల్డింగ్స్‌కు చాలినంత పెద్ద ఆడిటోరియములు ఉండేవి, కాని మిగిలిన దేనికిని ఎలాటి అక్కర కనుపరచలేదు. వెలుపటినుండి, బిల్డింగ్స్ “Early Miscellaneous” శిల్పశాస్త్రానికి సంబంధించినట్టు (నేనుఎక్కడోవిన్న ప్రయోగంలా) కన్పిస్తాయి.

బిల్డింగ్ విషయంలో కనీసం అయిదు గుణలక్షణాలనైనా ఆలోచన చేయవలసియుంటుంది.

### తూగగలుగుట

వాస్తవంగా, ఖర్చుపెట్టడంలో తూగగల దానిని మాత్రమే సంఘం కట్టుకోవాలి. బిల్డింగ్ మీద పెట్టేదాని విషయంలో యితర సంగతులను కూడా ఆలోచించాలి. ఉదాహరణకు, పెద్దలు తమ గృహ నిర్వాహకత్వాన్ని గూర్చి ఆలోచన చేయాలి. “ప్రభువు సొమ్మును ఎక్కువ ఫలభరితంగా ఉపయోగించడానికి ఏమి చేయాలి?[8] సువార్తను లోకమంతటిలో ప్రసంగింపబడాలనే బాధ్యతను వారు విస్మరింపకూడదు. పెట్టగలిగిన దానికంటే తక్కువ సొమ్మును స్థానిక సంఘాలు బిల్డింగ్స్ మీద ఖర్చు చేస్తూ, వారు ఎక్కువ సొమ్మును విదేశీయ సువార్తను ప్రకటించే పనిలో పెట్టాలి.

### పరిమాణము

ఆడిటోరియం తగినంత పెద్దదైయుండాలి. ఆడిటోరియంలో ఎంతమంది పడతారో,

అంతమంది పట్టేలా క్లాసురూములు ఉండాలి. దానికి తోడు, సరిపోయినంత స్టోరేజ్ స్థలం ఉండాలి, ఆఫీసు, వగైరాలకు కూడా చోటుండాలి.

*Balance* అనే తన పుస్తకంలో ఇరా నార్త్ ఈక్రింది సలహానిచ్చాడు. వారు దానిలోనికి తరలిపోయిన తొలి దినానే వారు దాన్ని నింపగలుగునంతవరకు సిద్ధపడక పోయినట్లయితే, సంఘము ఎన్నడూ క్రొత్త బిల్డింగును కట్టరాదు. అప్పుడే సంఘం యొక్క పురోభివృద్ధిని దిగ జార్చేదానికి మారుగా క్రొత్త బిల్డింగ్ మనకు మానసికమైన ఉత్తేజాన్ని యిస్తుంది.[9]

## ఉపయోగం, వాస్తవికం, ప్రయోజనం

అన్ని ఉద్దేశాలకు ప్రయోజనకరమై యుండేలా బిల్డింగ్ డిజైన్ చేయబడాలి. ఉదాహరణకు, (1) సంఘంలో పాటలు పాడడం తటస్థించుతుంది గనుక, స్థానిక సంఘపు స్తుతిగానానికి అనుకూలంగా అది డిజైన్ చేయబడాలి, అంటే శ్రేష్ఠమైనదిగా వినిపించేలా చిత్రించబడాలి. (2) ఆడిటోరియంలో ప్రసగించబడుతుంది గనుక, "దృశ్య సహాయాలు" ప్రీచర్ ఉపయోగించు కునేలా అనుకూలించాలి. (3) క్లాస్ రూమ్స్‌లో టీచింగ్ జరుగుతూ ఉంటుంది, గనుక టీచింగ్‌కు అనుగుణ్యంగా వసతులు కల్పించాలి. ఈ ఉద్దేశం కొరకు, విద్యను గూర్చి ఎరిగిన వారెవరైనా ప్రత్యేకించి బైబిలు విద్యను గూర్చి ఎరిగినవారు క్లాస్‌రూమ్స్‌ను డిజైన్ చేయ సహాయపడినట్లయితే, మేలుగా ఉంటుంది. (4) ఉపదేశమనేది ఆడిటోరియంలో జరిగే పక్షంలో, ఆరాధన స్థలంగా ఉండే ఆడిటోరియం క్లాస్ రూమ్‌గా కూడా మార్చుకోగలిగే రూపంలో ఉండాలి. (5) స్థానిక సంఘం కలిసి భోజనం చేసే పక్షంలో, ఈలాటి సహవాసం సాధ్యమయ్యే దానికి అనుకూలంగా స్థలం తీర్చిదిద్దబడాలి. (6) చిన్న బిడ్డలుండే కుటుంబాలను సంఘం ఆకర్షించబూనుకొంటే, ఆ పిల్లలను జాగ్రత్త చేసికొనడానికి తేలికగా ఉండేలా వసతులుండాలి. (7) కలిసి సంధించడం అనేదాన్ని ప్రోత్సహించాలంటే, ప్రజలు నిలిచి మాట్లాడు కొనడానికి వీలుగా ఉండేలా హాల్లు – లాబీసు ఉండాలి.

## సౌందర్యం

ఉపయోగపడడం అత్యవసరం, కాని సౌందర్యం కూడా ప్రాముఖ్యమయ్యిందే. దేవునిచే అంగీకరింపబడాలంటే బిల్డింగ్ వికారంగా (సౌందర్య రహితంగా) ఉండనవసరం లేదు. ఆచరణ యోగ్యమైనంతవరకు, బిల్డింగ్‌ను సౌందర్యంగా అలంకరించడానికి ప్రయత్నించాలి. బిల్డింగ్ వెలుపల భాగం అందంగా ఉంచి, చెట్టు చేమలతో అలంకరించాలి. అలాగే, సాధ్యమైనంత ఆకర్షణీయంగా లోపలి భాగాన్ని అమర్చాలి. ఈ తరువాత పని, బిల్డింగ్ రంగులను ఎన్నుకొనడం వగైరాలు సంఘ నాయకులుగాక యితరులు చేస్తే బాగుంటుంది. మంచి రుచి తెలిసిన నమ్మకమైన స్త్రీలకు యిది మంచి పనిగా ఉండవచ్చు.

## నాగరికతకు తగిపోయిన

బిల్డింగ్ నాగరికతకు తగిపోయినదైయుండాలి. పట్టణపు వెలుపల పరిస్థితి పట్టణపు అంతర్భాగంలో తగియుండకపోవచ్చు. అతి ప్రాముఖ్యమైనది, U. Sలో తగిపోయినది యితర

దేశాల్లో స్థానం లేనిదై యుండవచ్చు. అమెరికాలో ఉండే చర్చ్ బిల్డింగ్‌ను యితర దేశాల్లో అలాగే కట్టకుండేలా మిషనెరీలు జాగ్రత్త పడవలసియుంటారు.

## “సంఘము బిల్డింగును ఎలా ఉపయోగించాలి?”

చర్చ్ బిల్డింగ్‌ను ఎలా ఉపయోగించాలి, దాని విషయమై ఎలా శ్రద్ధ తీసికోవాలి అనే ప్రశ్నలు తలయెత్తుతాయి. సాధారణంగా, సంఘం జరిగించాలని దేవుడు దాని కప్పగించిన పనిలో చర్చ్ బిల్డింగ్ కేవలం ఒక సాధనం మాత్రమే: సువార్త ప్రకటన, క్షేమాభివృద్ధి, ధర్మకార్యాలు, మరియు ఆరాధన అనేవి సంఘ కార్యక్రమాలై యుంటాయి. వీటికి భిన్నమైన వాటికి చర్చ్‌బిల్డింగు వసతులను ఉపయోగించరాదు.

అయినా, చర్చ్‌బిల్డింగ్‌లో భోజనం చేయకూడదని దాని భావంకాదు. భోజనం చేయడమే దాని ఉద్దేశంకాదు; ఉద్దేశాన్ని సాధించడానికి అది కేవలం ఒక సాధనం మాత్రమే. భోజన సహవాసం యొక్క ఉద్దేశం క్షేమాభివృద్ధి (కొన్ని సార్లు అది సువార్త ప్రకటనకు సాధనంకూడా అయ్యుండవచ్చు).

ఇతర పనులకు చర్చ్ బిల్డింగ్ వినియోగించే విషయంలో ఎక్కువ కఠినమైన ప్రశ్నలు ఉండవచ్చు. వీటిని గూర్చి మనం రెండు సలహాలు యివ్వవచ్చు: (1) అడగవలసిన ప్రాముఖ్యమైన ప్రశ్న ఏమంటే: “కోరబడుతున్న ఫలితమేమి?” ఆ పనికి ఆత్మ సంబంధమైన ఉద్దేశములేనట్టయితే, లేక చేయడానికి దేవుడు సంఘానికి యిచ్చిన పనులను దేనిని అది సాధించనట్టయితే, అది ఉపయోగింపబడకూడదు. (2) చర్చ్‌బిల్డింగ్ అనేది అవసరత కాదు, అది కేవలం ఉండదగినదే. అందువలన, దానికి సంబంధమైన రూల్సుకు బద్ధులనుగా చేయడానికి నిదానించాలి.

చర్చ్‌బిల్డింగ్‌ను మంచిగా ఉంచేదాన్ని గూర్చి ప్రశ్నలు తల ఎత్తవచ్చు. ఉదాహరణకు, “ప్రభువు సొమ్ముతో” అది కట్టబడిన కారణాన చర్చ్‌బిల్డింగ్ “పరిశుద్ధ స్థలమని” కొందరు తలంచవచ్చు, గనుక “పరిశుద్ధ స్థలములో?” మనం నెమ్మదిగాను, భక్తితోను ఉండాలనేది వారి భావం. అలాటి ఆలోచనను మనం ప్రతిఘటించాలి. “చర్చ్‌బిల్డింగ్” పరిశుద్ధ స్థలానికి సమానమయ్యింది కాదు. అటు “ప్రత్యక్ష గుడారం” గాని యిటు దేవాలయంగాని సంఘం యొక్క ఛాయగా నిలిచి యున్నాయిగాని, చర్చ్‌బిల్డింగ్‌కు కాదు: సంఘాన్ని (చర్చ్‌ని)గాని, చర్చ్ బిల్డింగునుగాని తారుమారు చేయకూడదు. సంఘము (చర్చ్) అనేది నిరంతరం ప్రజలేగాని, స్థలం ఎన్నడూ కాదు.

అదే సమయంలో, చర్చ్ బిల్డింగ్ విషయమై జాగ్రత్త తీసికొనడానికి మేలైన యితర కారణాలున్నాయి. ఈ క్రింది కారణాలను బట్టి దాని విషయమై శ్రద్ధతీసికోవాలి: (1) అది మనకు చెందింది – మనం మన డబ్బుతో దాని ఖర్చులను భరిస్తున్నాం. (2) అది మనలో ఏ ఒక్కనికిని చెందింది కాదు – అంటే, అది ప్రత్యేకించి నాకే చెందింది కాదు. ఒక విధంగా, అది పబ్లిక్ ప్రాపర్టీ మరియు పబ్లిక్ ప్రాపర్టీని మనం భద్రంగా ఉంచాలి. (3) బిల్డింగ్ అందంగా ఉండేలా ఉంచడం స్థానిక సంఘం మీద అభిమానం పెరుగుతుంది, విజిటర్స్ తిరిగి వచ్చేలా అది చేస్తుంది.

# ముగింపు

క్రొత్త బిల్డింగ్ కట్టిన ప్రతి స్థానిక సంఘమూ అభివృద్ధిని అనుభవించకుండ తప్పిపోలేదు, లేదా, దాన్నిబట్టి ఆర్థిక యిబ్బందులలో చిక్కుకొని పోలేదు. "చర్చ్ బిల్డింగ్ పిచ్చి అనే కాలంలో" కట్టుకున్న అనేక స్థానిక సంఘాలే నేడు వృద్ధిపొందుతున్నాయి.

సంఘాలు బిల్డింగ్స్‌ను ఎన్నడూ కట్టుకోకూడదనే ఉద్దేశంతో యిది వ్రాయబడలేదు. కాని కట్టడానికి ముందు సరియైన ఉద్దేశాలు కలిగియుండాలి, సరియైన ప్రశ్నలను అడగాలి అనేది దీని ఉద్దేశం. కట్టాలనే నిర్ణయం తీసికొన్నప్పుడు, సంఘ నాయకులు దాన్ని "సరిగా చేయాలి' ' క్రొత్త బిల్డింగ్ నిజంగా అవసరమైనప్పుడు, దాన్ని సరిగా చిత్రించి వినియోగించి నట్లయితే, సంఘానికి దేవుడు అప్పగించిన పనిని నెరవేర్చడంలో ఆశ్చర్యకరమైన సాధనమై యుంటుంది.

సూచన

[1]"ప్రత్యేకంగా కట్టబడిన బిల్డింగ్స్‌ను కాన్‌స్టాంట్‌టైన్ యుగమువరకు మనం కనుగొనలేం. కూడడానికి ఏ స్థలంలో అనుమతించినా అది క్రైస్తవుల కూడికకు సాధ్యపడిన స్థలంగా ఉండేది." Everett Ferguson, *Early Christians Spea*(Austin, Tex.: Sweet Publishing Co. 1971), 76. [2]Ira North addressed this problem in "Overbuilt and Underused," *Balance* (Nashville, Tenn.: Gospel Advocate Company, 1983), 41. [3]Joy L. McMillon and R. Scott Lamascus, "Two churches say it was a mistake," *Christian Chronicle* 45 (November 1988): 1, 6; "Financial perils sap church vitality," *Christian Chronicle* 46 (January 1989): 1, 6; "Churches find successful debt, ministry balance," *Christian Chronicle* 46 (March 1989): 1, 6. [4]ఉదాహరణకు, కోకో కోలా కంపెని క్రొత్త కోక్‌ను అమ్మింది, జనులలో అధిక సంఖ్యాకులు పాత కోక్‌నే యిష్టపడతారని ఎరగడానికి. గనుక, పాత "కోకోకోలా క్లాసిక్ అనే పేరుతో అమ్మబడుతుంది, క్రొత్త కోక్ యొక్క విలువను గూర్చి కంపెనీ నిశ్చబ్దంగా ఉంది, అది యింకా అమ్ముడుపోవాలంటే. [5]Quoted in Joy L. McMillon and R. Scott Lamascus, "Churches find successful debt, ministry balance," *Christian Chronicle* 46 (March, 1989): 6. [6]ఇది రూలు. క్రొత్త బిల్డింగ్ కట్టడానికి బిల్డింగ్ ఫండును ఆరంభించించి బిల్డింగు కయ్యే డబ్బును సమకూర్చాలనే స్థానిక సంఘాలు తమ ఫండ్ కంటే బిల్డింగ్ ఖరీదులు ఎక్కువైపోతున్నట్టు కనుగొంటారు, అయినా, దీనికి మినహాయింపులుండవచ్చు. ఉదాహరణకు, కొన్ని సంఘాలు, క్రొత్త బిల్డింగు కొరకు ప్రత్యేకమైన కానుకలు తీసికొనవచ్చు. [7]Quoted in Joy L. McMillon and R. Scott Lamascus, "Churches find successful debt, ministry balance," *Christian Chronicle* 46 (March, 1989): 6. [8]పెన్నీలో తెలివిగా ఉంది పౌండులో మతి లేకుండడాన్ని" కూడా వారు విడిచి పెట్టాలి ఖర్చులు మూలల్లో కత్తిరింపబడితే, తరువాత అవే వారిని వెంటాడతాయి. [9]నార్త్, 42–44.